# Blood Grouping

Usharama NSS unit conducted a blood donation programme on 20.11.2023 on Usharama campus. The objective of the program was to check the blood group of the school students to enter the details in their identity card and to create awareness about significance of blood and blood groups. Volunteers have interacted with the First year Students and explained the importance knowing about their blood group and performed blood grouping for about 560 Students.












ABN ఆంధ్రజ్యోతి

## రక్త నిర్ధారణ గ్రూపు తెలుసుకోవటం అవసరం



రక్తం పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉంగుటూరు, నవంబరు 20 : ప్రతి ఒక్కరూ తమ రక్త నిర్ధారణ గ్రూపు గురించి తెలుసుకోవటం అవసరమని, ప్రమాదాలకు గురై ఆపదలో వున్న వారికి, ఆపరేషన్లు చేయించుకునే వారికి, ఇతర అత్యవసర సమయాల్లో బాధితుల బ్లడ్ గ్రూపు ఆధారంగా వెంటనే రక్తం ఇవ్వవచ్చునని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ అన్నారు. స్థానిక కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కళాశాలలో రక్త వర్గ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వి.శ్రీహరిబాబు, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

## విద్యార్థులకు రక్త పరీక్షలు

**ఉంగుటూరు,నవంబరు 20(ప్రభన్యూస్):** ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం విద్యార్థినీ, విద్యార్థులకు రక్తవర్గ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం,విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ సంయుక్త ఆద్వర్యంలో ఈ శిభిరం జరిగింది. కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అన్నీ విభాగాల్లోని విద్యార్థులు 560 మందికి రక్త వర్గ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ రక్త గ్రూపు తెలుసుకోవడం వల్ల వారికి ఏదైనా అవసరం అయినప్పుడో,ఇతరులకు రక్తం అవసరమైన సందర్భాల్లోనో సహాయం చేయవలసి వచ్చినప్పుడు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వీరవల్లి శ్రీహరిబాబు, కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

21/11/2023 | Krishna | Page : 15
Source : https://epaper.prabhanews.com/

# ఉషారామ లో 560 మంది విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు




**ఉంగుటూరు, ఉదయతార** ఉంగుటూరు మండలం, తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంఎస్ఎస్ విభాగం, విజయవాడ ఆంధ్ర హాస్పటల్ వారి ఆధ్వర్యంలో 560 మంది విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం రక్త వర్గ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 560 మంది బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేయించుకున్నారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు రక్త నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ద్వారా వారికి ఏదైనా ఆపద వచ్చినప్పుడు, అలాగే ఇతరులకు సహాయం చేయవలసి వచ్చినప్పుడు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా వి శ్రీహరిబాబు, కె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.